నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 01 ఆగస్టు 2024 | పేజీలు 8

నా గెలుపులో ఎక్కువ సంతోషానిచ్చింది..

## చింతారెడ్డిపాలెంలో మెజార్టీ రావడం

### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నా గెలుపు కంటే తనకు ఎక్కువ సంతోషానిచ్చింది చింతారెడ్డిపాలెం గ్రామంలో అధిక మెజార్టీ రావడమేనని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధ వారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, చింతారెడ్డిపాలెంలో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,

-మిగతా 2లో

## నెల్లూరు జిల్లా జాప్ నూతన కమిటీ ఎన్నిక



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాప్ రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ 20 మందితో కూడిన నూతన కమిటీని ప్రకటించారు. నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా నరేష్ కుమార్ (ప్రైమ్ 9), ప్రధాన కార్యదర్శిగా చరిత్ర కుమార్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా సురేంద్ర (బిగ్ టీవీ), ఉపాధ్యక్షుడుగా కృష్ణ (6టీవి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా మురళి (బిఆర్కే న్యూస్), జాయింట్ సెక్రటరీలగా మధు (ప్రైమ్9), వెంకట్ (సూర్య)లను ఎన్నుకున్నారు. ఇక ఈసీ మెంబర్లగా వెంకయ్య (ప్రైమ్9), జోషి(బిఆర్కే), మధు (బిఆర్కే), ప్రదీప్ (సూర్య), సురేష్, రఫీ, మహేష్ (రవికిరణాలు), రాజేష్ (సువర్ణ టీవీ) జోసఫ్ (సాస్ టీవీ), సునీల్ (మెగా టీవీ), విజయ్ (సూర్య), ప్రవీణ్ (మెట్రో మీడియా), నజీర్ (రవికిరణాలు)లను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ, జిల్లా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు అన్ని విధాల అండగా జాప్ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను ఇప్పించడంతో పాటు, ప్రతి జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ కట్టించేందుకు పూర్తిస్థాయి కృషి చేస్తామన్నారు. అత్యంత త్వరలో నెల్లూరులో జిల్లా మహాసభను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులతో పాటు పలువురు అధికారులు హాజరవుతారన్నారు. జాప్ వేదికగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెడతామని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను

## ఘనంగా నిర్వహించాలి

### ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్య తేజ





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఎం.సూర్యతేజ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఎవరికి కేటాయించిన విధులను ఆయా శాఖల అధికారులు భాధ్యతతో నిర్వహించాలన్నారు. అందరు అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలతో పాటు జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో పండుగ వాతావరణం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా విద్యా శాఖాధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌ను శోభాయమానంగా అలంకరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకునే విధంగా ఉండేట్లుగా సంగీత కళాశాల, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన వినూత్నంగా ఉండేట్లుగాను, ఆయా శకటాలపై చేసే ప్రదర్శనలు లైవ్లీగా, విద్యార్థినీ విద్యార్థుల్లో స్ఫూర్తినింపే విధంగా ఉండేట్లు చూడాలన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ లవన్న, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు బిల్లులు చెల్లించమని

## సీఎం చంద్రబాబు ఆదేశాలు

### కృతజ్ఞతలు తెలిపిన చేజర్ల



గతంలో నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం సంతోషదాయకమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

*- నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :*

లోపల పేజీలో





## ఎమ్మెల్యేలతో జాప్ నేతల భేటీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

జాప్ నెల్లూరు జిల్లా నూతన కమిటీ బుధవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో భేటి అయ్యారు. తొలుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో జాప్ నెల్లూరు జిల్లా నూతన కమిటీ భేటీ అయింది. రాష్ట్ర అధ్యక్షులు రవితేజ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి చరిత్, కోశాధికారి సురేంద్ర, ఉపాధ్యక్షుడు కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి తదితరులు కలిసి మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలపై సోమిరెడ్డి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో కచ్చితంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇప్పించాలని కోరారు. జర్నలిస్టులకు అండగా ఉంటామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు.

**రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితో..**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) నెల్లూరు జిల్లా నూతన కమిటీ భేటీ అయింది. రాష్ట్ర అధ్యక్షులు రవితేజ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు నరేష్ తన సభ్యులతో కలిసి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో భేటీ అయ్యారు. జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా జర్నలిస్టులు అందరికీ అండగా ఉంటానని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అనంతరం టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని కూడా కలిసి నేతలు మాట్లాడారు. పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరిత్, కోశాధికారి సురేంద్ర, ఉపాధ్యక్షులు కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి, జాయింట్ సెక్రెటరీ మధు, ప్రవీణ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో

02లో

## మిలియన్ మార్క్

సుజయ్ బాబు ఆధ్వర్యంలో సంబరాలు

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న

## మాజీ మంత్రి కాకాణి



2లో

# సభ్యత్వ నమోదులో మిలియన్ మార్క్

## సుజయ్ బాబు ఆధ్వర్యంలో సంబరాలు - హర్షం వ్యక్తం చేసిన జనసైనికులు




**నెల్లూరు జడ్పీ, మేజర్‌న్యూస్ :** జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాష్ట్ర వ్యాప్తంగా మిలియన్ మార్కు కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పేర్కొన్నారు. బుధవారం జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో నగరంలోని ఏసీ నగర్‌లో ఉన్న జనసేన నగర పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి.. కేక్ కటింగ్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నగర అధ్యక్షు డు సుజయ్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేసుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. మొదటిసారి 3 లక్షల సభ్యత్వాలు, రెండో ఏడాది 3 లక్షల సభ్యత్వాలు, మూడో ఏడాది 6.47 లక్షల సభ్యత్వాలు, ఈ ఏడాది నాలుగో సంవత్సరం 10 లక్షల పైచిలుకు సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు. త్వరలో 15 లక్షల సభ్యత్వాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కోటి మంది జనసైనికులు తయారు చేయడమే పవన్ కళ్యాణ్ లక్ష్యమన్నారు. అధినేత సారధ్యంలో మొదలైన ఈ ప్రస్థానం అంచలంచెలుగా ఎదుగుతుందన్నారు. ఆగస్టు 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు అధిష్టానం పొడిగిం చిందని, ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల జీవిత బీమా పొందవచ్చు అన్నారు. కొత్తగా నమోదుతో పాటు రెన్యువల్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. కార్యకర్తకు, కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జనసేన నగర ప్రధాన కార్యదర్శి అజయ్ బాబు, డివిజన్ ఇంచార్జులు సురేష్, శ్యామ్, పవన్, షకీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పిల్లలకు పౌష్టికాహారం ప్రభుత్వం అందజేసేలా చూస్తాం

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జనసేన నేత గునుకుల కిషోర్ కోవూరు నియోజకవర్గంలోని అనాగరోగ్యమైన పిల్లలను చేరదీసి చదివిస్తున్న ఒక స్వచ్ఛంద సేవా సంస్థలో పౌష్టికాహారం సప్లై చేసిన దీక్షిత్‌తో జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్, సామాజిక స్పృహ కలిగిన డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్‌లో అబైండింగ్ హోప్ చర్చిలో నిర్మల్ కుమార్ కూడా గడచిన 4 ఏళ్లుగా అనేక మంది వ్యాధిగ్రస్తులైన పిల్లలు చేరదీసి న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తూ.. హెవీడోస్ మెడిసిన్ వాడుతున్న ఈ పిల్లలకు పౌష్టికాహారం అందిస్తే వీరిలో కూడా ప్రతిభావంతంగా చదవ గల విద్యార్థులను తయారు చేయగలమన్నారని, నేడు దీనికి నిదర్శనంగా ఈ సేవా సంస్థలు ఎంసెట్ ర్యాంక్ సాధించిన విద్యార్థి గత ప్రభుత్వం పిల్లలకు కేవలం మెడిసిన్ మాత్రమే అందించింది కానీ, దానికి తట్టుకోగలిగిన పౌష్టికాహారాన్ని అందించలేకపోయిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే వీరందరికీ 4వేల రూపాయలు పెన్షన్ ఇచ్చినప్పటికీ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు, మా జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌లకు.. జిల్లాలో అధిక శాతం ఎయిడ్స్ వ్యాధి పీడిత దాదాపు 750 పిల్లలకు టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ స్కీం కింద పౌష్టికాహారం అందేవిధంగా చూడమని అభ్యర్థిస్తామన్నారు. ఇంట్లో ఉన్న ఒకరిద్దరి పిల్లల్ని చూసుకోవడం కష్టంగా ఉన్న కాలంలో ఇంత మంది పిల్లల్ని అది కూడా సింగల్ పేరెంట్ అసలు పేరెంట్ లేని పిల్లల్ని సాల్మన్ చేరదీసి చదివించడం అభినందించనీయ దగ్గ విషయమన్నారు. హౌసీ చేస్తూ పేద ప్రజలకు వైద్య సేవ చేయాలని ఇక్కడికి విచ్చేసి రాబోవు రోజులలో పేదలకు ఫ్రీ మెడికల్ కాంప్స్ చేస్తామని చెబుతున్న యువ వైద్యులకు అభినందనలు తెలియజేస్తూ.. సమాజ శ్రేయస్సు కొరకు చేసే పనులకు జనసేన పార్టీ తరపున తనను పిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# సార్వత్రిక విద్యాపీఠం దరఖాస్తులకు ఆహ్వానం

**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :**

సార్వత్రిక విద్యాపీఠం 2024-2025 సంవత్సరానికి గాను టెన్త్ ఇంటర్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాశాఖ ఏడి గ్లోరీ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని 28 నుంచి 200 రూపాయల అపరాధ రుసుముతో సెప్టెంబర్ 4వ తేదీ వరకు చెల్లించవచ్చునని ఆమె తెలిపారు. వ్యక్తిగతంగా గాని ఏపీ ఆన్లైన్ కేంద్రం, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అయినా అభ్యాసకులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె సూచించారు. మరిన్ని వివరాల కొరకు వెబ్సైట్ %ఖుజూశీజూవఅ.ఎష్ట్రశీశ్రీ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లో పరిశీలించుకోవాల్సిందిగా ఆమె సూచించారు తమ సమీపంలోని అధ్యయన కేంద్రాలలో గాని జిల్లా కోఆర్డినేటర్ కుగాని9000619699 సంప్రదించాలని ఆమె తెలిపారు.

# కామాక్షితాయికి ముత్తయిదులచే సారే సమర్పణ



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల ఆలయంలో బుధవారం ముత్తయిదువులచే సారెలు సమర్పించారు. ఈ సందర్భంగా ద్వాదశ మాసంలోకెల్లా దక్షిణాయన పుణ్యకాలంలో వచ్చే ఆషాడ మాసం ఎంతో విశేషమైనది. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల ఇలవేల్పు ఆరాధ్య దైవమైన జొన్నవాడలో వెలసిన శ్రీకామాక్షితాయి అమ్మవారికి సుమారు 100 మంది ముత్తయిదువులుచే సారె సమర్పించు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి భక్తులకు శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం, క్యూ లైన్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, ఉచిత ప్రసాద వితరణ, అన్న ప్రసాదం ఏర్పాట్లు చేశారు. అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో భ్రమరాంబికా సేవా సమితి నెల్లూరు, కావలి వారు విశేషంగా వివిధ రకాల పుష్పలతో 9 పూలమాలలు, గోమేదికం మాల, తామర గింజలు మాల, యాలకులు మాల, నవధాన్యాలు మాల, విభూది ఉండలు మాల, డ్రై ఫ్రూట్స్ మాల, వట్టివేరు మాల, చెర్రీస్ మాల, గాజులు మాల, పసుపు కొమ్ములు మాలలు గ్రామోత్సవం నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి ఉత్సవ మూర్తులకు వివిధ రకాల నివేదనలు సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నా గెలుపులో ఎక్కువ సంతోషానిచ్చింది.. చింతారెడ్డిపాలెంలో మెజార్టీ రావడం



(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పనులు చేపట్టాలని అధికారులను సూచించారు. రూ.50 లక్షల నిధులు చింతారెడ్డి పాలెం గ్రామానికి సరిపోవని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఈ ప్రాంతానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. గత ఎన్నికల్లో చింతారెడ్డి పాలెం ప్రజలు నన్ను అక్కున చేర్చుకున్నారని, 3వ సారి ఎమ్మెల్యేగా గెలిచిన సంతోషం కంటే.. ఈ ఎన్నికల్లో చింతారెడ్డి పాలెం గ్రామంలో నాకు మెజారిటీ రావడం ఎక్కువ సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో అబ్రహం, మలాకి, తనూజ, ఏసయ్య, యెహోషువ, రాజేష్, జశ్వంత్, డ్యానీ, ఆంటోనీ, సుమంత్, నాని, ప్రేమ్, వెంకటేష్, వంశీ, నంద కుమార్, సువర్ణ, సుమంత్, క్రాంతి కుమార్, స్టాలిన్, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి



**తోటపల్లిగూడూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం ఈదూరు గ్రామంలో, పొదలకూరు మండల కేంద్రంలో పలు కార్యక్రమాలకు మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. తోటపల్లి గూడూరు మండలం, ఈదూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రావూరు పద్మనాభ రెడ్డి అకాల మరణం చెందడంతో, ఆయన కర్మక్రతువులో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పొదలకూరు మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో తన గురువు సిద్దయ్య మాస్టారు ఉత్తరక్రియల్లో పాల్గొని, మాస్టారుతో తన గత స్మృతులను, మధుర జ్ఞాపకాలను కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య నెమరు వేసుకున్నారు. తాను ఎన్ని జన్మలెత్తినా, ఈ స్థాయికి చేరడానికి కారకుడైన సిద్దయ్య మాస్టారు రుణం తీర్చుకోలేనిదని భావోద్వేగానికి గురయ్యారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత, తాను జీవితకాలం గుర్తుంచుకునే వ్యక్తి సిద్దయ్య మాస్టారు అంటూ, తన అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితోపాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ వెంకటరమణబాబు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 5 గంటల నుంచి బేల్దారి పాలెం, వాసవి నగర్, షాదీ మందిర్, పాత చేపల మార్కెట్, పాత మున్సిపల్ భవనం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికుల హాజరును, పనితీరు పరిశీలించారు. మున్సిపల్ పలు శాఖల సిబ్బందికి, కార్మికులకు సూచనలు నగర ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సిబ్బందికి సహకరించాలని వ్యాపారస్తులకు, నగర ప్రజలకు సూచించారు. వార్డుల్లో ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పని దినాలలో అలసత్వం వహించిన శాఖ సంబంధిత చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా శాఖల ఫిర్యాదుల పరిష్కారానికి 24 గంటలు సమయం పడుతుందని తెలిపారు.


# ఆమడదూరమేగి తిలకించిన తోలుబొమ్మలు

- దేశ, విదేశాల్లో ప్రదర్శనలు
- కనుమరుగవుతున్న కళారూపాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పసందైన వినోదం అందించే ఏకైక జానపద కళా ప్రదర్శనలు తోలుబమ్మలాటలు అని అల నాడు విశేషాదరణ పొందిన ఆ ప్రదర్శనలు నేడు ఆదరణ తగ్గి తెరమరుగవుతున్నాయి. నాడు గ్రామసీమల్లో తోలుబమ్మలాటలు ప్రదర్శిస్తుంటే ఆమడ దూరం వెళ్ళి చూసే వారని చెబుతుంటారు. నేటి సినిమాల స్పీడుకు నాటి కళలు తట్టుకోలేకపోతూ కనుమరుగవుతున్నాయి. ఏనాటికైనా గత వైభవం రాకపోతుందా, ఆదరణ లభించక పోతుందా అన్న ఆశ మాత్రం తోలుబమ్మలాట కళాకారుల్లోనే కాకుండా రంగస్థలం, వీధిభాగవతాలు తదితరలా కళాకారుల్లో మెండుగా ఉంది. గతంలో ఒంటెద్దుబండ్లు గ్రామాలకు వస్తున్నాయంటే గ్రామాల్లో ఒకటే సంబరం.. వారు ఖచ్చితంగా తోలు బమ్మలాట కళాకారులేనని పిల్లల్లో ఆనందం, పెద్దల్లో అభిలాష.. కళాకారులు గ్రామాల్లో తమదైన శైలి, భాషతో మాట్లాడు తుంటే అదో వింత. ప్రొద్దుగూకితే వారు ప్రదర్శన ఏర్పాటు చేసే చోటకు జనాలు గుంపులుగా చేరుతుంటారు. రాత్రంతా కంటిపై కునుకు లేకుండా ప్రదర్శనలు తిలకిస్తుండేవారు. ఆ వినోదంతో ఉప్పొంగి పోయేవారు. తెల్లగా తెల్లారాక రాత్రంతా కూర్చునేందుకు తెచ్చుకున్న మంచాలను నెత్తినపెట్టుకొని ఇళ్ళకు వెళుతుండేవారు. ఇది నాటి తోలుబమ్మలాటల ప్రదర్శనల కున్న ఆదరణ. ఆ కళాకారులకు లభించే ప్రాధాన్యత. జిలుగువెలుగుల వెండితెరపై వంపుసొంపుల తారల వయ్యారాలతో వేగ మైన మత్తెక్కించే పాటలతో ఉద్రిక్తత కల్పించే ఫైటింగ్‌లతో అదునాతన సాంకేతిక జిమ్మిక్కులతో సాగుతున్న నేటి సినిమా(య) వినోదం నేటి ప్రజల్లో ఆదరణగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోనే కాక దేశవిదేశాల్లో కూడా ప్రదర్శినలిచ్చి విశేషాదరణ పొందిన తోలుబొమ్మలు నేడు కనుమ రుగైపోగా గగనసీమలో విహరించిన బమ్మలాట కళాకారులు నాడు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు తదితర ప్రము ఖులచేత పురస్కారాలు, ప్రశంశలు అందు కున్న కళాకారులు నేడు పూటగడవడమే కష్టంగా మారి జీవనపోరాటం చేస్తున్నారు. కర్రలతో స్టేజి ఏర్పాటు చేసి ముందువైను పలుచటి తెల్లని పంచెలను తెరగా అమర్చి లోపలినుండి బమ్మలను ఆతెరకెక్కించి ఆ కళాకారులే వాయిద్యం, మాటలు, గేయా లాపన చేస్తూ రామాయణం, మహా భారతం, మహాభాగవతం ఇత్యాది వృత్తాం తాలను ఘట్టాలుగా కథలుగా ప్రదర్శి స్తుంటే జనాలు ఉర్రూతలూగేవారు. 225 సంవత్సరాల క్రితం మహారాష్ట్ర నుండి ఆంధ్రప్రదేశ్‌కు వసలవచ్చారని చెప్పబడు తున్న తోలుబమ్మలాట కళాకారులు మేక, గొర్రెల చర్మంతో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, రావణాసురుడు, సీతమ్మ, ఆంజనేయ స్వామి, అర్జునుడు ద్రౌపది తదితర అన్ని పాత్రలను చర్మంతో బమ్మలు(విగ్రహాలు) చేసి ప్రదర్శనలకు వినియోగించేవారు. ఆబమ్మలను రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా రూపొందించేవారు. తెరపై బమ్మలు ఉంచి లోపలనుండి వాటిని పాత్రోచితంగా కదిలిస్తూ వారే మాటలు, గేయాలు ఆలపిస్తూ సంగీతం సమకూరుస్తూ అందరినీ అలరింపజేసేవారు. తెలుగు సామెతలు, నుడికారాలు, సంభాషణలు గ్రామీణులను ఆకట్టుకునే మాండలిక విధానంలో ఊరూరా ప్రదర్శనలిస్తుండే వారు. కడప, అనంతపురం, కాకినాడ, బద్వేలు, చెన్నంపల్లి, నెల్లూరు జిల్లాలోని డీసీ పల్లి, నువ్వురుపాడు, బోయలచిరువెళ్ళ, లింగంగుంట, మినగల్లు, రేవూరు, శంకరనగరం, తాతిరెడ్డిపల్లి, నబ్బీనగరం, గండువారిపల్లి, ఓబులాయపల్లి, తదితర పట్టణాల్లో, గ్రామాల్లో తోలుబమ్మలాట కళాకారులున్నారు. వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రాచీనకళలుగా తోలుబమ్మలాటల ప్రదర్శనలకు డెన్మార్క్, టోక్యో, హీరోషిమా, ఇస్తాంబుల్, హాంకాంగ్, అమెరికా, రష్యాలతోపాటు ముంబాయి, డిల్లీ, చెన్నై, హైదరాబాదు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ప్రదర్శనలిచ్చి అమెరికా అధ్యక్షుడు, భారత ప్రధానమంత్రి, వివిద దేశాల అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రులు మర్రిచెన్నారెడ్డి, భవనం వెంక ట్రామ్, నందమూరి తారక రామారావు, కోట్ల విజయభాస్కరరెడ్డి, తదితర ప్రముఖు లచే ప్రశంశించబడి, సత్కరించబడి పలు పురస్కారాలు కూడా అందుకున్నారు. నేడు వారి కళలకు ఆదరణ గణనీయంగా తగ్గడంతో కూలీనాలీ పనుల ద్వారా జీవన పోరాటం సాగిస్తున్నారు. ఈ కళాకారులు చర్మంతో బమ్మలు ఆకర్షణాయంగా తయారు చేయడం వెన్నతోపెట్టిన విద్యగా ఉంటుంది. డిసిపల్లిలో శతాబ్ధం పాటు తోలుబమ్మలాట కళ విరాజిల్లడం తోపాటు అక్కడ కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో తోలుబొమ్మల తయారీకేంద్రం కూడా ఉండేది. ఆదిలో ఒక బొమ్మ 50 రూపాయలకే తయారయ్యేదని, నేడు వేలరూపాయలకు చేరిందని చెబుతుంటారు. నేడు తమ ప్రదర్శనలు తిలకించేవారే లేరని, తాము వృత్తి కళాకారులుగా కొనసాగుతూ ఇత రత్రా పనులు చేతకకుండా ఉండగా నేడు అనివార్యమై పొట్టకూటికై కూలీపనులు చేసుకుంటున్నామని దయనీయమై తమ గోడును విన్పిస్తున్నారు. ఈపరిణామాలతో నువ్వురుపాడుకు చెందిన వనపర్తి ఆంజనే యులు, వెంకట్రాద్రి, మినగల్లుకు చెందిన కొమార శ్రీహరి, తదితరులు హార్మోనిస్టులుగా తర్ఫీదు పొంది జీవనం సాగిస్తున్నారు. నాలుగేళ్ళ క్రితం ప్రభుత్వ సంక్షేమ పథ కాల ప్రచారానికి తోలుబమ్మలాట కళాకా రులకు అవకాశమిచ్చారు. ఇపుడా పరిస్థితి లేదు. ప్రభుత్వం దేవాలయాలు, ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో తమకు ప్రదర్శిన అవకాశాలివ్వాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారాలకు కూడా తమను వినియోగించాలని, తమకు చేయూతనివ్వాలని తోలు బొమ్మలాట కళాకారులు కోరుతున్నారు.









# వీవర్స్‌కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

- అధ్వాన్నపు రోడ్లతో అవస్థ
- అస్థవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీలో సమస్యలు కాపురం చేస్తున్నాయంటూ కాలనీవాసులు పలువురు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అనాదిగా తాము గొంతెత్తి అరుస్తున్నా తాగునీటి సమస్య కొంతమేరకు తీరిందే తప్ప రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీరడం లేదని వారు చెబుతున్నారు. అసలే ఈకాలనీ ఏరియా లోతట్టు తేలికనేల ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షానికి కూడా బురదమయమౌతుంటుంది. పట్టణానికి ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఈకాలనీ గతంలో నెల్లూరుపాళెం పంచాయతీ పరిధిలో ఉంటూ కనీస వసతులకు నోచుకోలేదు. ఏడేళ్ళక్రితం మున్సిపాలిటీలో చేరినా సమస్యలు నేటికీ పరిష్కారం కావడం లేదు. అక్కడున్న వారంతా చేనేత కార్మికులు కాగా ఇతరులు కూడా కొందరు అక్కడకు చేరుకున్నారు. గతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతకాలం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారని, అనంతరం కొంతమేరకు సమస్య పరిష్కరించారని చెబుతున్నారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, సైడు కాలువలు అక్కడక్కడా కొంతవరకే నిర్మించడంతో ఎక్కడికక్కడే నీరు నిల్వ అవుతుంటాయని వారు ఆవేదనతో చెబుతున్నారు. గతంలో ఓట్లు ఆత్మకూరు పంచాయతీలో, పరిధి నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండగా తమ సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని, ప్రస్థుతం మున్సిపల్ పరిధిలోని చేరినా ఫలితం లేకపోతుందని వారు వాపోతున్నారు. తమ కాలనీ పట్టణానికి దాదాపు 2కిలోమీటర్ల దూరంలో ఉండగా ఇక్కడ పాఠశాల లేనందున తమ బిడ్డలు కాలనినడకన వెళ్ళడం ఇబ్బందికరంగా ఉంటుందంటున్నారు. అన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, సైడుకాలువలు నిర్మించుకుంటున్నా తమ కాలనీలో మాత్రం ఏర్పాటు చేయడం లేదని వారు ఆవేదనతో చెబుతున్నారు. జిల్లా కలెక్టరైనా స్పందించి తమ అవస్థలు తొలగించాలని వారు కోరుతున్నారు.



కనీససౌకర్యాలు లేని వీవర్స్‌కాలనీ



రోడ్డు అధ్వాన్నంగా ఉన్న దృశ్యం

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం..

# నూతన పాలకమండలి ఎన్నిక



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో ఎంతో ప్రాధాన్యతగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నూతన పాలకమండలి ఎన్నిక బుధవారం నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట దేవస్థానం నందు ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షునిగా కొండా ప్రవీణ్ శంకర్, గౌరవ సలహాదారుగా సేగు షణ్ముఖరావు, అధ్యక్షునిగా కోటా గురుబ్రహ్మం, ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా వేమూరి వెంకట ప్రసాద్‌లతోపాటు 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోట గురుబ్రహ్మం మాట్లాడుతూ.. అందర్నీ కలుపుకొని పోయి దేవస్థానానికి ప్రత్యేక గుర్తింపు తెస్తానని, ఆగస్టు నెల నుండి పూజారి వేతనం 1000 రూపాయలు పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలిని వారి బంధువులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు, బొకేలు, పూలమాలతో, శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, ఎంపీ ఆంజనేయులు, కోట రమేష్, నగరంలోని ప్రముఖ ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య నాయకులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## ప్రధాన ప్రాంతాల్లో అరచిగీపెట్టినా..

# సమకూరని బస్ షెల్టర్లు

### ఆలకించని అధికారులు, తప్పని ప్రజల ఇబ్బందులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో అవసరమైన చోట్ల బస్‌షెల్టర్లు లేకపోగా కొన్ని చోట్ల అవసరం లేకున్నా ఒకటికి రెండు షెల్టర్లు నిర్మించబడి ఉన్నాయని, జనాల అవస్థలు అధికారులకు పట్టవా అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నిమార్లు విన్నవిస్తున్నా ఎవరూ స్పందించడం లేదని ఆయా గ్రామాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు-ముంబాయి రహదారిపై నారంపేట బస్టాండు వద్ద రెండు షెల్టర్లు నిర్మించారు. ఇదే మార్గంలో ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి వద్ద నిత్యం వందలాది విద్యార్థిని, విద్యార్థులు ఇబ్బందిపడుతున్నా బస్‌షెల్టరు నిర్మించలేదు. ఈకాలేజి వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని ఏళ్ళ తరబడి కోరుతున్నా పట్టంచుకునే నాధుడే కరువయ్యారు. కాలేజి వెలుపల రోడ్డు మీద కనీసం ఒక చెట్టు కూడా లేనందున బస్సుల కోసం వేచి ఉండే విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ జాతీయ రహదారిపైనే ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జాలయ్యనగరం వద్ద ప్రముఖ యాత్రాస్థలమైన ఏఎస్‌పేట (రహమతాబాదు) క్రాస్‌రోడ్డు ఉంది. అక్కడ కూడా ఒక బస్‌షెల్టరు అత్యంతావశ్యకం కాగా దాన్ని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్ని మార్లు జనాలు విన్నవించినా, నిత్యం ఈ మార్గంలో వెళుతుండే అధికారులు గమనిస్తున్నా ఏదేని చర్యలు తీసుకుందామా అని యోచించిన దాఖలాలు లేవు. వారు స్వయంగా గుర్తించకున్నా అందరూ అరిచిగోపెడుతున్నా కూడా ఈ సమస్యలు పరిష్కరించే పరిస్థితి కానరావడంలేదు. సోమశిల మార్గంలో నువ్వురుపాడు మజరా అంబేద్కర్ నగర్ వద్ద బస్‌షెల్టరు లేక ఒక చెట్టే షెల్టరుగా వినియోగించుకుంటున్నారు. వర్షాకాలం వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ఆత్మకూరు-నెల్లూరుపాళెం మార్గంలో నాగులపాడు రోడ్ సెంటర్‌లో బస్ షెల్టరు లేక చిన్నపాటి చెట్టే ప్రయాణీకులకు ఆశ్రయంగా ఉండగా వర్షం కురిసినపుడు వారి అవస్తలు తీవ్రంగా ఉంటున్నాయి. ఇదే మార్గంలో ప్రభుత్వ జిల్లా వైద్యశాల ఉండగా అక్కడ బస్‌షెల్టరు లేక జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతుండగా గమనించిన ఆనం వెంకటరమణమ్మ చారిటబుల్ ట్రస్టు వారు చిన్నపాటి షెల్టరు నిర్మించారు. దాన్ని రాత్రికిరాత్రే ఎవరో తొలగించారు.ఆవలివైపు కూడా ఒక షెల్టరు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





నాగులపాడు రోడ్డువద్ద బస్‌షెల్టరులేని దృశ్యం



ఎన్ఎం జాతీయరహదారిపై ఏఎస్‌పేట క్రాస్‌రోడ్ వద్ద షెల్టరు లేని దృశ్యం

## పీడీఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సునీల్, షారుక్ ఎన్నిక

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జిల్లా పీడీఎస్‌యు నూతన కార్యవర్గాన్ని బుధవారం కృష్ణ చైతన్య కళాశాల ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్లు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షునిగా ఎం.సునీల్, ప్రధాన కార్యదర్శిగా షేక్ షారుక్ ఉపాధ్యక్షులుగా శ్రావణ్, సహాయ కార్యదర్శిగా చరణ్, ఆసిర్ కోశాధికారిగా వసీం లను ఎన్నుకున్నారు. సభ్యులుగా నవీన్ సాయి దేశ్ చరణ్ నరేంద్ర మస్తాన్ సంతోష్ వెంకటేశ్వర్లు తేజలతో 17 మంది జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా విక్రమ సింహపురి యూనివర్సిటీకి తక్షణం 100 కోట్లు నిధులు విడుదల చేయాలని, పెరిగిన ధరలు కనుగుణంగా విద్యార్థులకు మేస్తూ కాస్ఫోటిక్ ఛార్జీలు పెంచాలని, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్లను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రములు చేయాలని, తల్లికి వందనం కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని ఇంట్లో ఎంతమంది ఉంటే ఎంత మందికి విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేయాలని, 50వేల టీచర్ పోస్టు తోటి మెగా డీఎస్సీ ప్రకటించాలని నూతన కార్యవర్గం తీర్మానం చేసింది.



## కావలి మాజీ ఎమ్మెల్యేకి నంది అవార్డు ప్రధానం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డికి బుధవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, క్రీస్తు సంపూర్ణత ఇవాంజికల్ మిషన్ బైబిల్ కాలేజీ విజయ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంటేరు వేణుగోపాల్ రెడ్డిని సన్మానించి నంది అవార్డును అందజేశారు. గత 30 సంవత్సరాలుగా ప్రజలకు చేసినటువంటి విశేష సేవలకు గాను ప్రభుత్వం అందించేటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలోనూ పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు అందించడంలోనూ ఆయన చేసినటువంటి సేవలను గుర్తించి నంది అవార్డు అందజేయడంపై కావలి, ఉదయగిరి నియోజకవర్గంలోని వంటేరు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డికి ఇలాంటి అవార్డులు ఎన్నో మరెన్నో రావాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

## రెండో పట్టణ ఎస్ఐగా వేమర్తి వెంకటేశ్వర్లు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు సబ్ ఇన్స్‌ఫెక్టర్‌గా వేమర్తి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రకాశం జిల్లా వలివేటి వారిపాలెం పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్‌ఫెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల సందర్భంగా గుంటూరులో విధులు నిర్వహించారు. అనంతరం కావలి రెండో పట్టణ సబ్ ఇన్స్‌ఫెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

## పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లకి సత్కారం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు లైబ్రరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దుగ్గిపోయిన వెంకటేశ్వర్లు బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దుగ్గిపోయిన వెంకటేశ్వర్లు వారి సుజాతలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, చంద్రమౌళి, సుజాత, సుజనా కుమారి, సుభద్ర, శ్రీనివాసులు, రంగయ్య, ఉప్పు కొండయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక ఐకాన్ పనులను పరిశీలన : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఏం బేకరీ సెంటర్లో అన్న క్యాంటీన్ ఎదురుగా జాతీయ పతాకం 100 అడుగులకు సంబంధించిన పనులను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. కావలి పట్టడానికి ఒక ఐకాన్ ఉండేలా ఎమ్మెల్యే తన సొంత నిధులతో స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కావలి నియోజకవర్గానికి కాకుండా జిల్లాలోనే ఈ నూరు అడుగుల జాతీయ పతాకం ఐకాన్‌ఒక గుర్తింపుగా ఉండే విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, కావలి పట్టణంలో ఈ నిర్మాణం ఆగస్టు 14 లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తనయ సంహితరెడ్డి డిజైన్ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, లీగల్ సెలక్షన్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కారులో ఉండగానే మృత్యువాత

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోస్ట్ ఆఫీస్ సమీపంలో హైదరాబాద్ నగరానికి చెందిన ద్వారకానాథ్ రెడ్డి (55) మృత్యువాత పడినాడు. కారులో ఉండగానే ప్రాణాలు కోల్పోయారు. కారు ఆన్‌లో ఉండగా ఈ సంఘటన జరిగింది. గుండెపోటుతో మరణించి ఉంటాడని స్థానికులు అనుమానించారు. ఈ నేపథ్యంలో సమాచారం మేరకు పోలీసు అధికారులు సంఘటన స్థలం చేరుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడు గురించి కుటుంబ సభ్యులకు పోలీస్ సమాచారం ఇవ్వడం జరిగింది.



# వేదమంత్రోచ్ఛారణ మధ్య కోదండ రామస్వామి కళ్యాణం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పిడతా పోలూరు గ్రామపంచాయతీ దత్తపాడు గ్రామంలో జరుగుతున్న కోదండ రామస్వామి మహోత్సవంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా జరిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు నేతృత్వంలో కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనయుడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో స్వామి కళ్యాణాన్ని ఆయన తిలకించారు. విశేష పూజలు జరిపి స్వామి ఆశీస్సులు పొందారు. వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలు నడుమ దగ్గర కళ్యాణ మహోత్సవం జరిగింది. కళ్యాణం అనంతరం ఆయన తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా సర్వేపల్లి శాసనసభ్యులుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయం సాధిస్తే 101 టెంకాయలు కొడతామని గ్రామస్తులు మొక్కును ఆయన సమక్షంలో తీర్చుకున్నారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులందరికీ దండు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో దండు శ్రీనివాసులు, దండు శివకృష్ణ దంపతులు స్వామివారికి పూజలు చేశారు. అదేవిధంగా సాయంత్రం సీతారాములు గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి కాయ ,కర్పూరం నైవేద్యంగా ఇచ్చి తీర్థప్రసాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు మండల తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, తెలుగు యువత కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మేకల శివశంకర్ యాదవ్, సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు



**▶ సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి**

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని తల్లిదండ్రుల కమిటీ పేర్లను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలుగా మార్పు చేసిందని సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో ఎంపికైన కమిటీ పదవీకాలం జూలైలో ముగిసినందున ఆగస్టు నెలలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిందని, కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులు ఎన్నికలకు ఆగస్టు ఒకటో తేదీ గురువారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ విడుదల చేస్తారని, మధ్యాహ్నం రెండు గంటలకు ఓటరు జాబితా నోటీసును బోర్డులో ప్రకటిస్తారని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరిస్తారని, అదే రోజు సాయంత్రం మూడు గంటల నుంచి నాలుగు గంటల మధ్య తుది ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించి, తుది జాబితాను నోటీసు బోర్డుపై ప్రకటిస్తారని ఆమె తెలిపారు. ఆగస్టు 8వ తేదీన ఉదయం ఏడు గంటల నుంచి ఒంటి గంట మధ్యలో ఎన్నికలు జరుగుతాయి. మూడు గంటల నుంచి నాలుగు గంటల మధ్యలో ఎన్నికల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, మొదటి సమావేశం ఏర్పాటు చేయాలి. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం ఉన్నత విద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమీక్షించడం జరుగుతుంది. నిబంధనల మేరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు తాజాగా నిర్వహించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ విద్యాసాధనకై పోరాడాలి : పీడీఎస్‌యు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** విద్యార్థులు శాస్త్రీయ విద్య సాధనకై సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్‌లు పిలుపునిచ్చారు. బుధవారం పీడీఎస్‌యు నెల్లూరు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను సంస్కరిస్తున్నామంటూనే విద్యారంగాన్ని నాశనం చేస్తున్నారని, మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ప్రాథమిక విద్య ధ్వంసం అవుతుందన్నారు. రాష్ట్రాల ఫెడరల్ హక్కులు దెబ్బతింటున్నాయన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 1,48వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా దారుణం అన్నారు నీట్ పరీక్షలు రద్దు చేసి మరలా నిర్వహించాలన్నారు. జీవో నెంబర్ 84, 83, 117 రద్దు చేసి ప్రాథమిక పాఠశాలను కాపాడాలన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యారంగాన్ని ఆదుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు సరిపోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే పెరిగిన ధరలు కనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల 50వేల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ నిధులు లేని కారణంగా చాలా ఇబ్బందులు పడుతుందని 100 కోట్లు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం.సునీల్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే షారుక్, ఉపాధ్యక్షులుగా శ్రావణ్, ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా చరణ్, ఆసిర్ జిల్లా కోశాధికారిగా వసీం జిల్లా కార్యవర్గ సభ్యులుగా నవీన్ సంతోష్ వెంకటేశ్వర్లు మస్తాన్ సాయిదేశ్ చరణ్ నరేంద్ర తేజ కోఆప్షన్‌తో 17 మందితో నూతన కార్యవర్గ ఎన్నుకున్నారు.




## సార్వత్రిక విద్యాపీఠం దరఖాస్తులకు ఆహ్వానం

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** సార్వత్రిక విద్యాపీఠం 2024-2025 సంవత్సరానికి గాను టెన్త్ ఇంటర్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాశాఖ ఏడి గ్లోరీ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని 28 నుంచి 200 రూపాయల అపరాధ రుసుముతో సెప్టెంబర్ 4వ తేదీ వరకు చెల్లించవచ్చునని ఆమె తెలిపారు. వ్యక్తిగతంగా గాని ఏపీ ఆన్లైన్ కేంద్రం, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అయినా అభ్యాసకులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె సూచించారు. మరిన్ని వివరాల కొరకు వెబ్సైట్ apopen.school.ap.gov.inలో పరిశీలించుకోవాల్సిందిగా ఆమె సూచించారు తమ సమీపంలోని అధ్యయన కేంద్రాలలో గాని జిల్లా కోఆర్డినేటర్‌కు గాని 9000619699 సంప్రదించాలని ఆమె తెలిపారు.

## పదవీ విరమణ పొందిన కొండారెడ్డి దంపతులకు సన్మానం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వేలామూరి కొండారెడ్డి, వారి దారుకుమల్లి అరుణ భారతిలు పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది భావి తరాల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా రూపొందించే బాధ్యత వహిస్తున్న ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. పదవీ విరమణ అనేది ఒక వ్యక్తి జీవితంలో ఒక ప్రధాన అంశమని తెలిపారు. ప్రతి విద్యార్థికి విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి దంపతులకి ఘనంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులుగుంట మధుమోహన్ రెడ్డి, కూరపాటి మాలకొండ రెడ్డి, వంటేరు జయ చంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, గోచిపాతల వెంకటరమణయ్య, సురే వెంకట శేషారెడ్డి, నక్క మాధవరావు, కోర్పిపాటి హరినారపరెడ్డి, వాక మాధవరెడ్డి సురే లక్ష్మీ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీలో ప్రతి నాయకుడు పాల్గొనాలి

**టీడీపీ మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ, వార్డు, కాలనీ స్థాయిలో ప్రతి కార్యకర్త, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొనాలని జలదంకి మండలం టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 17 పంచాయతీలలో నాయకులు తమ పరిధిలోని సచివాలయ సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటల నుండి పంపిణీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయాలని కోరారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు ఒక పవిత్ర కార్యక్రమంగా స్వీకరించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ కండువాలు ధరించి పాల్గొనాల వలసినదిగా విజ్ఞప్తి చేశారు.



ఎలక్ట్రికల్ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

## కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పర్యావరణ కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రికల్ బైక్ లను వినియోగించాలని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఏ డి ఎం ఎస్ బైక్స్ వారి ఆధ్వ ర్యంలో ఎలక్ట్రికల్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు నియో జకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీ గా స్థానిక సావిత్రమ్మ డిగ్రీ కాలేజ్ వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారిం చడానికి, కాలుష్య రహిత నగరాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ బైక్ లను వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ వాహనదారుల, సంస్థ మేనేజర్, ప్రతినిధులు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే శిశువుకు సరైన పోషకాహారం

### - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తల్లిపాలతోనే శిశువులకు సరైన పోషకాహారం లభిస్తుందని, తద్వారా శిశు వులకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు శిశువులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సచివాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ నగరపాలక సంస్థ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను 1992లో తల్లిపాలను ప్రోత్సహించడానికి తల్లి పాల ఆవశ్యకత ను గురించి అవగాహన కల్పిస్తూ అప్పటి నుండి ప్రతి ఏట వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ ను ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటున్నామని తెలిపారు. తల్లి పాలివ్వడం వల్ల తల్లులకు, శిశువులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని చెప్పారు. తల్లి పాలివ్వడం వల్ల కలుగు ప్రయోజనాలను పలు మాధ్యమాలు ద్వారా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లి పాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీహరి, శ్రీనివాసరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శాంత కుమారి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా సచివాలయనికి భూమి పూజ

### - తిరుమలవాసులకు త్వరలో అందుబాటులోకి సచివాలయం

### -ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల వాసులకు త్వరలో సచివాలయం అందుబాటు లోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులు తెలిపారు. బుధవారం తిరుమల బాలాజి నగర్‌లో నూతన సచివాయలం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహిం చారు. రూ. 50 లక్షలతో సచివాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత తిరుమలలో సచివా లయం ఏర్పాటు కానుండటం శుభపరిణామమ న్నారు. సచివాలయం అందుబాటులోకి వస్తె తిరుమలవాసులకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తిరుమల నుంచే సిఎం చంద్రబాబు నాయుడు ప్రక్షాళన ప్రారంభించారని గుర్తుచేశారు. తప్పు చేసిన వాళ్లకు శిక్ష తప్పదని పునరుద్ఘాటించారు. కాగా జనసేన సభ్యత్వ నమోదు కు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. పదివేల క్రియాశీలక సభ్యత్వం టార్గెట్ పెట్టుకోగా ఇప్పటికే పద్నాలుగు వేల మంది సభ్యత్వం, రెన్యువల్ చేసుకున్నారని తెలిపారు. జనసేన అధ్యక్షులు క్రియాశీల సభ్యత్వ నమోదును ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించారని చెప్పారు. కావున పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన సానుభూతిపరులు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకుని పవన్ కళ్యాణ్ ను బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, శ్రీధర్ వర్మ, దంపూరి భాస్కర్ యాదవ్, రాజు యాదవ్, శివ షణ్ముగం, జనసేన తిరుమల అధ్యక్షులు పగడాల మురళి, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, జీవ, సుధా, రమణ, కుమార్, బాలు, విఘ్నేష్, భాస్కర్, పాండు పాల్గొన్నారు.

## నేటి నుండి ఈ నెల 31 వరకు బాల కార్మికుల నిర్మూలన పై జిల్లాలో ప్రత్యేక డ్రైవ్

**- 14 లోపు పిల్లలు బడిలో ఉండాలి**
**- 1098 కు కాల్ చేసి చెప్పండి**
**- డిఆర్ఓ బి.పుల్లయ్య**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో బాల కార్మికులు లేకుండా నిర్మూలించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు.బుధవారం ఉదయం డిఆర్ఓ చాంబర్ నందు జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓం కార్ రావ్ తో కలిసి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన పై ఆగస్టు 1 నుండి 31 వరకు జిల్లాలో నిర్వహించే ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం డి ఆర్ ఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని జిల్లాను బాల కార్మికుల రహితంగా చేయాలన్నారు. 2020 సంవత్సరం నుండి 2024 జులై 31 వరకు జిల్లాలో 63 మంది బాల కార్మికుల ను గుర్తించి వీరిని బడి లో చేర్పించడం జరిగిందని, రూ.124549 వసూలు చేసి 47 మంది పిల్లలకు ఇప్పించడం జరిగిందన్నారు. బాల కార్మికుల ను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదని మళ్ళీ ఒక్కసారి సంబందితా అధికారులు పరిశీలించాల న్నారు.14 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడిలో ఉండాలని పనిలో కాదన్నా రు. జిల్లాలో ఆగస్ట్1 నుండి 31 వరకు జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన కు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పించాలని సంబంధించిన అధికారుల ను ఆదేశించారు. బాలలను పనిలోకి పంపిం చడం నేరమవుతుందని,బాలలను బడికి పంపించాలని వారి తల్లిదండ్రులకు అవగా హన కలిగించాలన్నారు. ప్రభుత్వాలు పిల్లల చదువు కోసం అనేక సంక్షేమ కార్యక్ర మాలు అమలుచేస్తుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రుల కు అవగాహన కలిగించాల న్నారు. ఎక్కడైనా పనిలో ఉంటే ఆ బాలలను బడి లో చేర్పించాలన్నారు. ఎవ్వరైనా 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టు కుంటే అలాంటి యజమాన్యం పై క్రిమినల్ కేసు తోపాటు జరిమానా విధించడం, కఠినమైన చర్యలు తీసుకుంటామ న్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తుంటే వారికి సంబంధించి 1098 కాల్ చేసితెలియజేయాలన్నారు. ఆగస్టు 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లాలో ను, మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఐసిడిఎస్,పోలీస్,మెడికల్ శాఖలదికారులు, సమన్వయం చేసుకొని మండల స్థాయిలో కూడా బాల కార్మిక నిర్మూలనపై క్షేత్రస్థాయిలో పర్యటించి,బాల కార్మికుల ను,బడి మానివేసిన పిల్లలను గుర్తించి బడి లో చేర్పించాలన్నారు. ఈ సమావేశం జిల్లా విద్య శాఖ అధికారి దేవరాజులు, సహాయ కార్మిక అధికారి మధు బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నాగమణి, పిల్ల సంరక్షణ అధికారి శివ, తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ పాశిం

**గూడూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల సందర్భంగా ప్రజలు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఆగస్టు ఒకటవ తేదీన నాలుగు వేల రూపాయల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొనా లని కోరారు. ఆగస్టు 15న గూడూరులో అన్నా క్యాంటీన్ ప్రారం భించడంజరుగుతుం దని, రూ.5లకే భోజనం అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో దేశం నాయకులు బిల్లు చెంచురామయ్య , చాన్ బాషా, శివకుమార్, వెంకటేశ్వరాజు తదితరులు పాల్గొన్నారు.



# కాలువల్లో పూడిక ఉండరాదు వ్యర్థాలు పూర్తిగా తొలగించాలి

- క్రమం తప్పకుండా ఆయిల్ బాల్స్ వేయడం , స్ప్రేయింగ్ ప్రక్రియ
- వార్డుల్లో కమిషనర్ డా. జె అరుణ విస్తృత తనిఖీలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** మురుగునీటి కాలువల్లో పూడిక ఉండరాదు వీధుల్లో ఎక్కడా వ్యర్థాల కుప్పలు కనిపించరాదని కమిషనర్ డా. జె అరుణ నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీ చేశారు. 35వ వార్డు పరిధిలో కయనికట్టు వీధి, ఖాదర్ మీనన్ వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. కాలువల్లో పూడిక తొలగించాలని, తొలగించిన పూడికను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. కాలువల్లో స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించేలా స్థానికులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్థానికంగా నీటి సరఫరాను తనిఖీ చేశారు. పైప్ లైన్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటికి స్టార్టింగ్, మిడిల్, ఎండింగ్ పాయింట్లలో కచ్చితంగా ఆర్సీ టెస్టులు చేయాలన్నారు. లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధి



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ

కారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ 46వ వార్డు పరిధిలో ఓబనపల్లి గంగమ్మ ఆలయం వెనక నిల్వ నీటి కుంటను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ఎక్కడా నిల్వ నీరు లేకుండా చూడాలన్నారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. వార్డుల్లోని నిల్వ నీరు ఉన్న ప్రాంతాల్లో వారానికోసారి ఆయిల్ బాల్స్ వేయడం, స్ప్రేయింగ్ చేయడం చేయాలన్నారు. అంగన్వాడి, వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డీఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాంథం, అమర్నాథ్ రెడ్డి, ఏఈ రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ పరిధిలో నేడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య ఫోన్ నెంబర్ 9849907885 కు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. కార్యక్రమానికి చిత్తూరు నగరపాలకతో పాటు చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధికారులు హాజరు కావాలన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో అందిన ఫిర్యాదుల స్థితికి సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.



# టీటీడీ ఈఓను కలిసిన ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి జె శ్యామల రావును ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు బుధవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా శ్యామల రావు ఉన్నప్పుడు ఎస్వీయూతో అయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీనికి ఈవో సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఎస్వీయూ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఈవో తెలిపారు.



# 5 లోపు అన్న క్యాంటీన్ల పనులు పూర్తి కావాల్సిందే...

- వినాయకసాగర్‌ను శుభ్రంగా ఉంచండి
- కమిషనర్ నారపురెడ్డి మౌర్య

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** తిరిపతి నగరపాలక సంస్థ పరిధిలో పునః ప్రారంభానికి సిద్ధం చేస్తున్న అన్నా క్యాంటీన్ల పనులు ఆగస్ట్ 5లోపు పూర్తి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం తెల్లవారుజామున రాజన్న పార్కు సమీపంలోని మస్టర్ గది వద్ద ఉద్యోగుల హాజరు నమోదును కమిషనర్ పరిశీలించారు. అందరూ టైం ప్రకారం విధులకు హాజరు కావాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్విమ్స్ కూడలి, న్యూ బాలాజీ కాలని, ముత్యాల రెడ్డి పల్లి, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్నా క్యాంటీన్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ వద్ద గల 5 ఎం.ఎల్.డి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు మురుగునీరు శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం వినాయక సాగర్ ను సందర్శించి వాకర్స్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 5 లోపు అన్నా క్యాంటీన్లు ప్రభుత్వం సూచనల మేరకు అన్ని హంగులతో సిద్ధం చేయాలని, ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని ఆగస్టు 15వ తేదీ అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరగాలని ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ లో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సాగర్ లో పారిశుద్ధ్యం సరిగా లేదని వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.ఈ లు మహేష్, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలు మరువలేనివి : ఎస్పీ

- పదవీ విరమణ పొందిన పోలీసులకు జిల్లా ఎస్పీ ఘన సత్కారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వృత్తిలో అంకిత భావంతో నిరంతరం విధులు నిర్వహించిన పోలీసు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పి ఎల్ సుబ్బారాయుడు అన్నారు. పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సన్మాన సభ బుధవారం పోలీస్ అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు పోలీసు శాఖ అని, ఇన్నాళ్ళు మీరు అందించిన సేవలు అమోఘమని, అందరు తమకు ఇచ్చిన విధులను అంకితభావంతో నిర్వహించారని కొనియాడారు. పదవి విరమణ పొందిన పోలీసులకు జీవితంలో ఉద్యోగం, పదవి విరమణ సాధారణమని చెప్పారు. పదవి విరమణ పొందిన అధికారులు ఆకరి రోజు కూడా తన ఉద్యోగ ధర్మాన్ని, కర్తవ్యాన్ని నిర్వహించడం ఒక్క పోలీస్ కే సాధ్యమన్నారు. పదవి విరమణ పొందే రోజు కొంచెం వెసులుబాటు వుంటుందని, కానీ పరిస్థితుల ప్రభావం వల్ల పోలీసులకు భాధ్యతే ముఖ్యమని తెలిపారు. ఉద్యోగ విషయంలో పోలీస్ వ్యవస్థకు సేవలు అందించిన మీకు ఈ డిపార్టుమెంటు తప్పకుండా రుణపడి వుంటుందన్నారు. పదవి విరమణ పొందిన తరువాత బంధాలు, అనుభందాలకు దగ్గరై మీ కుటుంబ సభ్యులతో కలసి మిగిలిన జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవి విరమణ తర్వాత మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ డిపార్టుమెంటు తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటుందని మీ సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ముందు వుంటుందని తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన వెస్ట్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ టి.సురేంద్ర రెడ్డి, నాయుడుపేట పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ టి.విజయభాస్కర్, డిసిఆర్బి హెడ్ కానిస్టేబుల్ కె.చెంచు కృష్ణమ్మ నాయుడు లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను విలువైన బహుమతులను అందజేసి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి పరిపాలన అదనపు ఎస్పి వెంకట్రావు, వెల్ఫేర్ ఆర్ఐ రమణారెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, సెక్రటరీ శంకర్ రెడ్డి, సభ్యులు హాజరయ్యారు.






# పార్టీకి సేవలు అందించిన వారికి నామినేటెడ్ పదవులు

- మంత్రి నారా లోకేష్ కు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిస్వార్థంతో నిరంతరం కృషిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కల్పించి ఆదరించాలని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి వారిపై పోలీస్ వాళ్ళు కేసులు నమోదు చేశారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన పార్టీ కోసం నిరంతరం పోరాడుతున్నమన్నారు. అటువంటి వారిని గుర్తించి నామినేటెడ్ పదవులలో చిత్తూర్ జిల్లాకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే తిరుపతి స్థానికులకు టీటీడీ బోర్డులో సభ్యులుగా అవకాశం కల్పించి వారిని అదుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా నారా లోకేష్ త్వరలో నియమించే నామినేట్ పదవులలో తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు అందరితో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఆత్మకూరు మున్సిపాలన రసవత్తరంగా మారనుందా..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పురపాలక సంఘ పరిపాలన ఇకపై రసవత్తరంగా మారనుందా, సంఖ్యాబలం పెరగడంతో ఆరోపణలు, విచారణలకు డిమాండ్లతో సాగనుందా అనేది సర్వత్రా ఆసక్తికరమైన చర్చనీయంశంగా ఉంది. ఆత్మకూరు మున్సిపాలిటీలో 23 వార్డులుండగా గత ఎన్నికల్లో అప్పటి అధికార వైసీపీకి చెందిన 19మంది కౌన్సిలర్లు ఆపార్టీవారు గెలుపొందారు. దాంతో ఎస్టీ మహిళకు రిజర్వు అయిన చైర్‌పర్సన్ పదవిని వైసీపీ కౌన్సిలర్ గోపారం వెంకటరమణమ్మ చేపట్టింది. వైస్ చైర్మన్లుగా వైసీపీకి చెందిన డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్‌లు ఎన్నికయ్యారు. అప్పట్లో దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ దిల్షాద్‌బేగమ్‌లు ఇద్దరు వైసీపీ రెబల్ కౌన్సిలర్లుగా గెలవగా వారు కూడా ఎన్నికల నంతరం వైసిపిపక్షానే నిలిచారు. షేక్ గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడులు తెలుగుదేశం కౌన్సిలర్లుగా గెలుపొందారు. అప్పట్లో అధికార వైసీపీదే హవాగా సాగగా ఇద్దరే టీడీపీ కౌన్సిలర్లు ఎంతగా అరిచిగీ పెట్టినా పట్టించుకునే పరిస్థితి ఉండేదికాదు. 30నుండి 50వరకు చాంతాడంత అంశాల అజెండా పెట్టడం, అది చదవడానికే టైమ్ సరిపోవడం, ఎలాంటి చర్చలు లేకుండా ఆమోదముద్ర పడడం సాగుతుండేది. కాగా వైసీపీ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి రెబల్‌గా మారి కౌన్సిల్ సమావేశంలో అనేక ఆరోపణలు అరిచిగీపెట్టినా ఎవరూ పట్టించుకునేవారు కాదు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు, సూరా భాస్కరరెడ్డిలు తెలుగుదేశంలో చేరారు. ఎలాగో గౌస్‌బాషా, శ్రీనివాసులునాయుడు తెలుగుదేశం కౌన్సిలర్లుగా ఉన్నారు. దాంతో కౌన్సిల్‌లో తెలుగుదేశం సంఖ్యాబలం 7కు చేరింది. అదీగాక ప్రధానమైన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు కూడా టీడీపీలో చేరారు. ఇక రానున్న కౌన్సిల్ సమావేశాలు వాడి, వేడిగా, అవినీతి, అక్రమాల ఆరోపణలతో దద్ధరిల్లబోతోందని సర్వత్రా భావిస్తున్నారు. ఇప్పటికే ఒక సమావేశం నిర్వహించగా గతంలో రెబల్‌కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి లేవనెత్తిన నెల్లూరుపాళెం వద్ద దివంగత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి మున్సిపల్ నిధులు 27లక్షలు వెచ్చించారని, స్వంత నిధులతో నిర్మించామని చెబుతుండే మున్సిపల్ బస్టాండు నిర్మాణానికి అధికమొత్తంలో మున్సిపల్ నిధులు వెచ్చించారని, ఎలాంటి చర్చలు, తీర్మానాలు లేకుండా నిధులు దారిమళ్ళించారని, ఇంకా పలు ఆరోపణలను తెలుగుదేశంలో చేరిన కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, తెలుగుదేశం కౌన్సిలర్లు గౌస్‌బాషా, శ్రీనివాసులునాయుడు తీవ్రంగా ఆరోపించి అన్నింటిపై విచారణ జరపాలని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలే వైసిపి అధికారం కోల్పోయింది. ఆత్మకూరులో వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఓటమిచెందారు. సత్తాగల, సమర్ధుడుగా, ఆత్మకూరులో అభివృద్ధికి చిహ్నంగా పేరు

ముస్సిపల్ కార్యాలయం



గాంచిన సీనియర్‌నేత ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా గెలవడంతోపాటు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా పదవి పొందారు. ఈ నేపద్యంలో ఆత్మకూరు మున్సి పాలిటీలో పాలకవర్గ సంఖ్యాబలం పెరగడం, అందునా సాక్షాత్తు చైర్‌పర్సన్, ఒక వైస్ చైర్మన్ తెలుగుదేశంలో చేరడంతో భవిష్యత్తులో జరుగనున్న కౌన్సిల్ సమావేశాలు గరంగరంగా ఉండగలవని, ఆరోపణలపై విచారణలు తథ్యమని, అధికారులపై చర్యలు కూడా ఉండగలవని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైనన్ని అక్రమ లేఅవుట్లు గతంలో ఎన్నడూ లేవని, అక్రమనిర్మాణాలు కూడా గత ప్రభుత్వ హయాంలోనే ఈ పాలకవర్గ హయాంలోనే అని, అన్నివిషయాలపై మున్ముందు చర్చలు, విచారణలు, చర్యలు ఉండబోతున్నాయని కూడా పలువురు చర్చించుకుంటున్నారు. ఎలా జరగనుందో చూడాల్సి ఉంది.

## లబ్ధిదారులకు బిల్లులు చెల్లించమని ఆదేశించిన చంద్రబాబు

### కృతజ్ఞతలు తెలిపిన చేజర్ల

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గతంలో నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం సంతోషదాయకమని నెల్లూరు పార్లమెంటు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. 2019లో నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వేదించి మోసం చేశారన్నారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేజర్ల మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నిర్ణయంతో దాదాపు మూడు లక్షల మంది లబ్ధిదారులకు ఉపశమనం కలుగుతుందన్నారు. 2014-19 మధ్య ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద గృహాలు మంజురై నిర్మాణాల పూర్తి చేసుకొన్న వారికి, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 2019 ఫిబ్రవరి వరకూ బిల్లులు చెల్లించింది.ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని బిల్లులు చెల్లించలేక పోయిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి, దాదాపుగా మూడు లక్షల మందికి 950 కోట్లు రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. అయితే వీరంతా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇళ్లు నిర్మించుకొన్నారనే కారణంగా జగన్ మోహన్‌రెడ్డి, వీరికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇళ్లు నిర్మాణాలలో అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ జరిపి నిజమైన లబ్దిదారులకు బిల్లులు చెల్లిస్తామని చెప్పి, వైసీపీ ప్రభుత్వం వీటిపై రెండు సార్లు వెరిఫికేషన్ చేయించిందనీ, ఈ వెరిఫికేషన్ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని తేలింది. అయినప్పటికీ వీరికి బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేశారన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద ఇళ్ళు నిర్మించుకున్న పేదలు బిల్లులు రాకా ఈ ఐదు సంవత్సరాల కాలంలో చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వీరికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలని జూన్ 30వ తేదిన నెల్లూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరు పడుతున్న



బాధలను గుర్తించి, గృహ నిర్మాణ శాఖ సమీక్ష సందర్భంగా, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద ఇళ్ళు నిర్మించుకొని బిల్లులు రాని బాధితులకు వెంటనే బిల్లులు చెల్లించమని ఆదేశించారన్నారు. దీని వలన దాదాపు మూడు లక్షల మంది లబ్ధిదారులకు 950 కోట్ల మేర బిల్లులు రావడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్దిదారులుకు తక్షణమే బిల్లులు చెల్లించమని ఆదేశించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## జిల్లాలో పలువురు డీఎస్పీల బదిలీలు

### నెల్లూరు రూరల్ డీఎస్పీగా శ్రీనివాసరావు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లాలో పలువురు డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ద్వారక తిరుమల రావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని నెల్లూరు ట్రాఫిక్ డీఎస్పీగా పని చేస్తున్న ఏ.శ్రీనివాసులును వినుకొండకు, పి.వీరాంజనేయరెడ్డిని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు, తిరుపతి పీటీసీలో పనిచేస్తున్న ఘట్టమనేని శ్రీనివాసరావును నెల్లూరు రూరల్‌కు బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

## దుకాణదారులకు సోమశిల ఎస్ఐ సూచనలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ప్రతి దుకాణా దారుడు అప్రమత్తంగా ఉండాలని, షాపును మూసి వెళ్ళేటప్పుడు ఎటువంటి నగదును అందులో ఉంచరాదని అనంతసాగరం మండలం సోమశిల ఎస్ఐ వి.సుబ్బారావు సూచించారు. బుధవారం మండలంలోని స్టేషన్ పరిధిలోకి వచ్చే 14 గ్రామాలను ఆయన సందర్శించారు. జన రద్దీ, కూడలి ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కు ఉన్న అనుకూల పరిస్థితులను ఆయన పరిశీలించారు. గ్రామాలలో క్రొత్తగా సంచరిస్తున్న వ్యక్తులపై, అపరిచిత, అనుమానిత వారి సమాచారం అందించాలని ఆయన కోరారు.

## బుజ్జి రెడ్డిని పరామర్శించిన ఎంఈఓ కాటంరెడ్డి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** లిటిల్ ఏంజిల్స్ పాఠశాల యాజమాన్యం చేత దాడికి గురైన సోమశిల గ్రామానికి చెందిన బుజ్జి రెడ్డిని బుధవారం ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. సందర్భంగా బాధితుడు స్నేహితులు ఎంఈఓకు తన మిత్రునికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర విచారణ జరగాలని అంతవరకు తమ స్నేహితునికి బాసటగా ఉంటామని తెలిపారు. మండల చరిత్రలో విద్యార్థిని తండ్రి పై ఇలాంటి అమానుష దాడి జరిగిన సంఘటన చూడలేదని స్నేహితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదికను జిల్లా ఉన్నతాధికారికి సమర్పించామని కాటంరెడ్డి తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన నెల్లూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కృష్ణ కాంత్‌ని శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించారు. అనంతరం కావలి నియోజకవర్గం పరిస్థితుల్ని అడిగి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు పరిస్థితిని గురించి క్షుణ్ణంగా ఎమ్మెల్యే వివరించారు.

## రూరల్ మండల ఎంఈఓ పదవీ విరమణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ కే.బిక్షాలు ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి పాఠశాలలో పరిశుభ్రతపై అవగాహన పెంచారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా ఉపాధ్యాయులకు తగు సూచనలు మెరుగైన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్, ఎంఈవో మురళీధర్, పలు మండలాల ఎంఈఓలు, పలు గ్రామాల ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.